# ఒక కుటుంబం యేసును తమ గృహంలో ఆరాధించింది

క్రింది వాటి నుండి పిల్లల కొరకు ఏదైనా అభ్యాస క్రియను ఎన్నుకోండి.

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, విశ్వాసులు తమ గృహాలకు ఇతరులను ఆహ్వానించి, వారికి యేసును గూర్చి వివరించి, నిన్ను ఆరాధించడానికి వారికి సహాయంచేయి."

అపో.కా.16:22–36 నుండి ఫిలిప్పీయుడైన జైలుఅధికారి కథను ఎవరైనా ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా ఎవరైనా పెద్దవారు చెప్పవచ్చు లేదా చదివి వినిపించవచ్చు. ఈ కథ తమ గృహంలో దేవున్ని ఆరాధించిన ఒక కుటుంబం గూర్చి చెబుతుంది.



కథ చెప్పిన తర్వాత ఈ ప్రశ్నలడగండి. *(ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది)*

- న్యాయాధికారి పౌలు, సీలల పట్ల ఏ విధంగా ప్రవర్తించాడు? *(23, 24 వచనాలు)*
- చెరసాలలో ఉన్న పౌలు, సీలలు మధ్య రాత్రి వేళ ఏం చేస్తున్నారు? *(25వ)*
- చెరసాల అధికారి తన్ను తాను ఎందుకు చంపుకోవాలను కొన్నాడు? *(26–27వ)*
- జైలు అధికారి తన స్వంత రక్షణను మరియు కుటుంబ రక్షణను ఎలా సంపాదించుకొన్నాడు? *(31వ)*
- రాత్రివేళ ఎన్ని గంటల సమయంలో జైలు అధికారి మరియు అతని కుటుంబం వారు బాప్తిస్మం పొందారు? *(25, 32–34వ)*

జైలు అధికారి మరియు అతని కుటుంబం యొక్క కథను నాటికగా ప్రదర్శించండి.

- ఆరాధన యొక్క ముఖ్యనాయకునితో కలిసి పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- పిల్లలతో కలిసి నాటికను సిద్ధపర్చడంలో మీ సమయం గడపండి. కథలోని అన్ని విషయాలు ప్రదర్శించనవసరంలేదు.
- నాటిక తయారీలో పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడాలి.
- **పెద్ద పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.

  **పౌలు.**

  **జైలు అధికారి :** అతని చేతిలో రెండు గొలుసులు (లేదా దానిని పోలిన తీగలు) మరియు ఒక కత్తి ఉండాలి.

  **కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పాలి. ఒక బల్ల మీద పుస్తకాల దొంతర లేదా ఒక చిన్నరాక్ మీద పుస్తకాలు ఉండేలా చూడాలి.
- చిన్న పిల్లలు సీల, న్యాయాధికారి, ఖైదీలు మరియు జైలు అధికారి కుటుంబ సభ్యుల పాత్రలు ధరించాలి.

**కథకుడు :** అపో.కా.16:22–28 నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి. ఆ తర్వాత "న్యాయాధికారి ఏమంటున్నాడో వినండి" అనాలి.

**న్యాయాధికారి :** పౌలు, సీలలను చెరసాలలో వేయండి వారిని కొరడాలతో కొట్టి జాగ్రత్తగా కావలి ఉండండి.

**జైలు అధికారి :** వారి కాళ్ళను గొలుసులతో బంధిస్తాడు. (ముడిగట్టిగా వేయకూడదు) వీరిని నేను లోపలి గదిలో బంధించి నా ప్రాణం కన్నా ఎక్కువ జాగ్రత్తగా కాపాడతాను.

**పౌలు మరియు సీల :** ఒక బల్ల క్రింద కూర్చుండి పాటలు పాడుతుండాలి.

**జైలు అధికారి :** "భూకంపం" అని గట్టిగా అరుస్తాడు. ఎవరైనా బల్లమీది పుస్తకాలు ఇతర సామాను పడిపోయెలా దానిని కదిలించాలి.

**పౌలు, సీల :** తమ కాళ్ళకున్న సంకెళ్ళు వదిలించుకొని లేచి నిలబడతారు.

**ఖైదీలు :** జైలు తలుపులు తెరిచి ఉన్నాయి. మేమిప్పుడు స్వేచ్ఛా జీవులం.

**జైలు అధికారి :** కత్తిపైకిలేపి, అయ్యో! అన్ని తలుపులూ తెరిచి ఉన్నాయి. ఖైదీలు పారిపోయి ఉంటారు. నన్ను నేను హతం చేసుకోవడం మేలు.

**పౌలు :** వద్దండీ! వద్దు మీరు ఏ హాని చేసుకోవద్దు మేమందరం ఇక్కడే ఉన్నాం.

**కథకుడు :** అపొ.కా. 16:29–33 నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి. ఆ తర్వాత జైలు అధికారి ఏమంటున్నాడో వినండి అనాలి.

**జైలు అధికారి :** ఒక దీపం తీసుకొని రండి నేను పౌలు, సీలలను చూడాలి. అని చెప్పి, ఆ తర్వాత దీపం వెలుగులో పౌలు, సీలల ముందు మోకరించి "అయ్యా రక్షణ పొందడానికి నేనేం చేయాలి?" అని అడుగుతాడు.

**పౌలు :** ప్రభువైన యేసునందు విశ్వాసముంచు అప్పుడు నీవు మరియు నీ ఇంటివారు రక్షించబడతారు.

**జైలు అధికారి కుటుంబం :** మేం కూడ యేసునందు విశ్వాసముంచాలని కోరుతున్నాం.

**జైలు అధికారి :** దయచేసి మీ గాయాలు కడగనివ్వండి ఈ రోజు రాత్రే మేం బాప్తిస్మం పొందాలను కొంటున్నాం.

**కథకుడు :** అపొ.కా. 16:34–36 నుండి కథలోని మూడవ భాగం చెప్పి తర్వాత జైలు అధికారి పౌలు, సీలలతో ఏమంటున్నాడో వినండి" అనాలి.

**జైలు అధికారి :** నా కుటుంబమంతా యేసునందు విశ్వాసముంచి బాప్తీస్మం పొందడం నాకెంతో సంతోషం కలిగిస్తుంది రండి! మా ఇంటికి వచ్చి భోజనం చేయండి.

**న్యాయాధికారి :** బల్లమీద కొడుతూ "నమస్కారం జైలర్‌గారూ మీరిప్పుడు పౌలు మరియు సీలను విడుదల చేయవచ్చు.


**జైలు అధికారి :** సహోదరులారా! నా కుటుంబానికి యేసును గూర్చిన సువార్తనందించినందుకు వందనాలు. సమాధానంగా వెళ్ళండి.

**కథకుడు లేదా ఒక పెద్ద అబ్బాయి / అమ్మాయి :** నాటిక ప్రదర్శన అయిపోయిన తర్వాత సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపండి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను వారు పెద్దలనడగవచ్చు.

**అడగండి :** మనం మన గృహాలలో దేవున్ని ఆరాధించగల ఇతర పద్ధతులేమిటో చెప్పమని పిల్లలనడగండి.

మీ పట్టణంలో లేదా గ్రామంలో సాధారణంగా కనిపించే ఒక ఇంటి పటం గీయండి. ఆ పటాన్ని చూస్తూ పిల్లలు కూడా గీయాలి. ఆరాధన సమయంలో ఆ పటాలను పెద్దలకు చూపించి మనం దేవున్ని మన గృహాలలో ఆరాధించవచ్చనీ, ఎక్కడైనా మనం ఆరాధించవచ్చని అవి సూచిస్తున్నాయని చెప్పాలి.



యోహాను 4:24 **కంఠస్థం చేయండి.**

**కవిత :** కీర్తన 136:1–6 వరకు గల వాక్యభాగంలోని వచనాలను ఒక్కొక్కరు రెండేసి వచనాల చొప్పున ముగ్గురు పిల్లలు చెప్పాలి. “ఆయన కృప నిరంతరముండును” అనే వాక్యం అందరూ కలిసి ప్రతి వచనం వెనక చెప్పాలని చెప్పండి.

పెద్ద పిల్లలు గృహాలలో కలిసి ఆరాధించడం గూర్చి కవితలు, పాటలు వ్రాయవచ్చు.

**ప్రార్థన :** “ప్రియమైన ప్రభువా, మేము నిన్ను ఏ స్థలంలోనైనా ఏ సమయంలోనైనా ఆరాధించగలిగినందుకు వందనాలు. మేమొక చిన్న గుంపైనా ఒకరిద్దరమైనా ఫర్వాలేదని తెలిపినందుకు వందనాలు. మా కుటుంబాలన్నింటిని నీకు సమీపంగా చేసుకొంటున్నందుకై వందనాలు. మా హృదయ పూర్వకంగా నిన్ను ఆరాధించడానికి సహాయంచేయి.”

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net